
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
శనివారం 7 డిసెంబరు 2024



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పెద్దూర్‌కు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం కౌన్సిలర్ చెన్నమనేని కీర్తికమలాకర్‌రావు అందజేశారు. ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ మంగ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌లోని లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరా బేగం శుక్రవారం పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి గఫార్ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

గంభీరావుపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం గజసింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చల్లా సాహితీ అనే 8వ తరగతి విద్యార్థిని 68వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో అండర్ -14 విభాగంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఈ నెల 10వ తేదీ నుంచి 13వ వరకు మహారాష్ట్రలోని అమరావతిలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సాహితీకి ప్రధానోపాధ్యాయుడు సోమయ్య అభినందనలు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు..

ఇల్లంతకుంట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గాలిపెల్లికి చెందిన యాళ్ల నందిని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైంది. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ పోటీలలో నందిని ఉత్తమ ప్రదర్శన కనబర్చింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రధానోపాధ్యాయిని మేకల పావని, వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు అభినందనలు తెలిపారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సిరిసిల్ల టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల కమ్యూనిటీ చర్చ్ ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. చిన్నారుల నృత్యాలతో ఆకట్టుకున్నాయి. సిరిల్ నెహెమ్యా పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సమరానికి సన్నద్ధం

- పది నెలల క్రితం ముగిసిన సర్పంచుల పదవీకాలం
- పంచాయతీ ఎన్నికలే లక్ష్యంగా పార్టీల దృష్టి
- హామీల అమలుపై కాంగ్రెస్ ప్రచారం
- హామీలపై నిలదీస్తూ ప్రజల్లోకి బీఆర్ఎస్, బీజేపీ
- ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం
- జిల్లాలో 260 గ్రామ పంచాయతీలు
- 2,268 వార్డులు
- 3.46 లక్షల మంది గ్రామీణ ఓటర్లు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఇతర పార్టీల నేతలు సన్నద్ధం అవుతున్నారు. అధికార యంత్రాంగం ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి పెట్టిన నేపథ్యంలో గ్రామాల్లో సందడి మొదలైంది. ఆరు గ్యారంటీలే ప్రధానంగా అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూ పట్టు నిలుపుకోవాలని భావిస్తోంది. మరోవైపు కాం గ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ వ్యూహాత్మకంగా గ్రామా ల్లో ప్రచారానికి సిద్ధమవుతున్నాయి.

గ్రామ స్థాయిలోకి పార్టీల ప్రతినిధులు

సంక్రాంతికి కొత్త సర్పంచులు వస్తారని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలతో జిల్లాలో వివిధ పార్టీల ప్రతినిధులు కార్యక్ర మాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. గ్రామస్థాయిలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా ముందుంటున్నారు. స్థానిక ఎన్నికల ఆశావ హులు గ్రామాల్లో తిరుగుతూ అందరినీ పలకరిస్తున్నారు. చిన్న చిన్న శుభకార్యాలకు సైతం హాజరవుతున్నారు. ఎవరికి వారే తమ ప్రాబల్యాన్ని పెంచుకునే దిశగా సిద్ధం అవుతున్నారు. జిల్లాలో 260 గ్రామ పంచాయతీలు, 2268 వార్డులు ఉన్నాయి. వార్డు సభ్యులుగా, సర్పంచులుగా గెలుపొందే లక్ష్యంగా పనిచేస్తున్నారు. నోటిఫికేషన్ రావడమే తరువాయిగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటు న్నారు. గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసి పది నెలలవుతోంది. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అదే క్రమంలో మండల పరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల పదవీ కాలం జూలైలో ముగిసింది. దాదాపు ఐదు నెలలవుతోంది. జనవరితో మున్సిపల్ కౌన్సిల్ పదవీకాలం కూడా ముగియనుంది. పూర్తిగా స్థానిక సంస్థల ఎన్నికలే వరుసగా ఉండడంతో ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది.

ప్రభుత్వ పథకాలే ప్రధానం

కాంగ్రెస్ పార్టీ నేతలు తమ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించే దిశగా సిద్ధమవుతోంది. జిల్లాలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డిపై స్థానిక ఎన్నికల ప్రధాన బాధ్యత ఉండే అవకాశం ఉంది.

మిగతా 8వ పేజీలో..



యోగాతో ఆరోగ్యం



యోగాలో పాల్గొన్న జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రాందాస్

సిరిసిల్ల టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : యోగ సాధనతో ఆరోగ్యంగా ఉంటారని జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి అజ్మీరా రాందాస్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం ఇందిరాపార్క్‌లో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో యోగ, క్రీడా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగ సాధన చేయాలన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే యోగ సాధన ప్రతిరోజు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకుడు ఉప్పల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువకులు వ్యసనాలకు బానిసలు కావద్దు

ఇల్లంతకుంట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): యువకులు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను పాడు చేసుకోవద్దని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి సూచించారు. మండలంలోని అనంతగిరిలో శుక్రవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీపరీక్షలకు సిద్ధమవుతూ భవిష్యత్‌పై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామానికి కొత్త వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట ఎస్సై కదిరె శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చందుర్తి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలం మల్యాల సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చందుర్తి సెస్ ఎఈ మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రంగి 33 కేవీ ఫీడర్ మరమ్మతు నేపథ్యంలో మల్యాల సబ్‌స్టేషన్ పరిధిలోని మల్యాల, చెరువు కుంటపల్లి గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

సిరిసిల్లకు చేరిన మహాపాదయాత్ర బృందం

సిరిసిల్ల రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల నుంచి శబరి మలై అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లిన మహాపాదయాత్ర బృందం శుక్రవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. అక్టోబరు 17న హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం నుంచి రాచ విద్యాసాగర్ గురుస్వామి నేతృత్వంలో ప్రయాకర్ రావు మధుసూధన్ గురుస్వామి ఆధ్వర్యంలో 20 మంది అయ్యప్ప స్వాములు దీక్షను చేపట్టి మహాపాదయాత్ర చేపట్టారు. మహాపాదయాత్ర చేపట్టిన గడ్డం భగవాన్, బండారి మల్లేశం, అడెపు మహేందర్, మధు, మనోహర్‌గౌడ్, విజయ్‌కుమార్, నారాయణ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

8



మూడపల్లిలో నివాళి అర్పిస్తున్న ఆది శ్రీనివాస్

పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకం

ఎస్పీ అఖిల్ మహాజన్

హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం

8



మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

పెద్దింటి అశోక్‌కుమార్‌కు డాక్టరేట్



సిరిసిల్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ప్రముఖ కథా రచయిత పెద్దింటి అశోక్‌కుమార్‌కు శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్‌నగర్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పెద్దింటి అశోక్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీలో 'తెలంగాణ వలస కథలు.. వస్తు శిల్ప వైవిధ్యం' అనే అంశంపై పరిశోధన చేశారు. అశోక్‌కుమార్ 300పైగా కథలు, ఎనిమిది నవలలు, ఐదు నాటకాలతోపాటు సినిమాలకు కథలు, మాటలు, పాటలు రాస్తున్నారు. 'జిగిరి' నవల 12 భాషాల్లో అనువాదమైంది. లాంగ్ మార్చ్, జిగిరి రెండు నవలలపై ఉస్మానియాలో పీజీ, డిగ్రీ విద్యార్థులకు సిలబస్ ఉంది. పెద్దింటి సాహిత్యంపై పీహెచ్‌డీలు, ఎంఫిల్‌లు చేశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌కు జిల్లాలోని కవులు, రచయితలు అభినందనలు తెలిపారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాలతో వెళ్తున్న మహిళలు

సిరిసిల్ల టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో పోచమ్మ బోనాలు చేపట్టారు. పాత బస్టాండ్ నుంచి మహిళలు బోనాలతో పోచమ్మ వీధిలోని పోచ్చమ్మ ఆలయం వరకు ప్రదర్శనగా వెళ్లారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సిరిసిల్ల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కేసరి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతు చేపట్టాలి

వేములవాడ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలో రోడ్ల మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు, పట్టణ మాజీ సర్పంచ్ పొలాస నరేందర్ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిత్యం వేలాదిమంది యాత్రికులు వచ్చే వేములవాడ పట్టణంలో ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని, అనేక చోట్ల గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



విద్యార్థులతో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్

సిరిసిల్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వైట్ కోట్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ విద్యార్థులకు వైట్‌కోట్ సెర్మనీ ప్రత్యేకమైందని, తల్లిదండ్రులు పెట్టుకున్నా నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముందుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వం వైద్య విద్యను ప్రోత్సహించేందుకు కాలేజీలను ప్రారంభించిందన్నారు. నూతనంగా 16 నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 240కి పైగా అంబులెన్స్‌లను ప్రజారోగ్యం కోసం అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, వేములవాడ సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెల్ముల స్వరూపరెడ్డి, చొప్పదండి ప్రకాష్, గడ్డం నర్సయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో అంబేద్కర్ వర్ధంతి



నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్ల కలెక్టరేట్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్, డీఎస్ సీడీవో విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల తీరు విడ్డూరం

తంగళ్లపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలపై పోరాటం చేయకుండా అక్రమ అరెస్టులు అంటూ బీఆర్ఎస్ నాయకుల గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్ విమర్శించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే ప్రతిపక్ష హోదాలో గౌరవం ఉంటుందని, వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తూ అక్రమ అరెస్టులనడం సిగ్గుచేటని అన్నారు. గతంలో బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పులకు శిక్షలు పడుతుంటే అక్రమ అరెస్టులు ఎలా అవుతాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడిన మాటలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దోపిడీ రాజకీయాలు చేశారని విమర్శించారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నేరేళ్ల నర్సింగం, లింగాల భూపతి, భైరినేని రాము, మునిగెల రాజు, చుక్కశేఖర్, అరెపల్లి బాలు, మీరాల శ్రీనివాస్, గుగ్గిళ్ల శ్రీకాంత్, అభినయ్, హమీద్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన డైరీ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయ సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. రానున్న కాలంలో దాదాపు లక్ష కోట్ల రుణాలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో 7 వేల 959 స్వశక్తి సంఘాలకు 533 కోట్ల 83 లక్షల రూపాయల రుణాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 2729 సంఘాలకు రూ. 346 కోట్ల బ్యాంకు రుణాలు అందజేసినట్లు చెప్పారు. మహిళలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవోజి. శ్రీనివాస్ నాన్ ఫామ్ డీపీఎం సుధారాణి, ఏపీఎం. రజిత, సీసీ రామచంద్రం, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు చింతపంటి రామస్వామి, బొజ్జ మల్లేశం, చిలుక అంజి బాబు, పుల్కం లచ్చయ్య, గ్రామ సంఘాల అధ్యక్షులు బద్దం వనిత, కొమ్ము లత, యూనిట్ నిర్వాహకురాలు కాసర్ల రజిత-ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



సమావేశంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల కలెక్టరేట్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ ట్రైబల్ శాఖల పరిధిలోని వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో పాడిపశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో నవంబరు 30నాటికి మొత్తం 30 ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదయ్యాయని, వారం రోజుల్లో నివేదికలను అందించాలని ఆదేశించారు. 2016 నుంచి ఇప్పటి వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం ఎనిమిది హత్యలు, నాలుగు అత్యాచారాలు, 486 ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని, రూ.5 కోట్ల 64లక్షల 11వేల 250 పరిహారం మంజూరు చేశామని తెలిపారు. మరో కోటి 76లక్షల 37వేల 500 పరిహారం ఇచ్చేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులపై విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లలో తప్పనిసరిగా చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు వెంకట ఉపేందర్‌రెడ్డి, రాజేశ్వర్, సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ, ఎస్సీకార్పొరేషన్ ఈడీ స్వప్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొమ్ముబాలయ్య, అజ్మీరా తిరుపతినాయక్, మెట్ట దేవానందం, కొట్టేపల్లి సుధాకర్, అలువాల ఈశ్వర్, పసుల బాలరాజు, దప్పుల అశోక్, సిరిగిరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి



కిట్‌లను పంపిణీ చేస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

ముస్తాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. కేసుల నమోదు, శాంతి భద్రతల పరిరక్షణ, సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. భరోసా కల్పించే విధంగా విధులు నిర్వర్తించాలన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణలో పలు సేవ కార్యక్రమాలను నిర్వహించారు. వృద్ధులు,మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బందికి దుప్పట్లను అందించారు. ముస్తాబాద్‌కు చెందిన బీసీ సెల్ విభాగం జిల్లా నాయకుడు చెవుల స్వామియాదవ్ దాదాపు 10 వేల విలువ చేసే టీ షర్టులు, వాలీబాల్ కిట్‌లను సమకూర్చగా ఎస్పీ చేతుల మీదుగా అందించారు. డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ మోగిలి, ఎస్సై గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

బస్సు ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

గంగాధర, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): గంగాధర ప్రధానరహదారిపై శుక్రవారం ఆర్టీసీబస్సు, ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లి డిపోకు చెందిన బస్సు కరీంనగర్ వైపు వస్తుంది. రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన భరత్ తన చెల్లి వివాహానికి హాజరైయ్యేందుకు జగిత్యాల వైపు వెళుతున్నాడు. గంగాధర మండలం మధురానగర్ వద్ద ప్రధాన రహదారిపై భరత్ ద్విచక్రవాహనాన్ని బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో భరత్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు భరత్‌ను కరీంనగర్ తరలించారు. దీనిపై ఎస్‌ఐ నరేందర్‌రెడ్డిని వివరణ కోరగా ప్రమాదంపై ఫిర్యాదు అందలేదని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి..

హుజూరాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలో శుక్రవారం బైక్ అదుపుతప్పి కింద పడిన ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంజర్ల గ్రామానికి చెందిన శివప్రసాద్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. పట్టణంలోని నటరాజ్ థియేటర్ సమీపంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి కింద పడ్డాడు. దీంతో శివప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనంలో ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

అనారోగ్యంతో వృద్ధురాలు ఆత్మహత్య

గంగాధర, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గట్టుబూత్కుర్‌కు చెందిన ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపి వివరాల ప్రకారం.. మండలంలోని గట్టుబూత్కుర్‌కు చెందిన గుండ లక్ష్మి(61) మూడేళ్లుగా నరాల వ్యాధితో బాధపడుతున్నది. చికిత్స తీసుకున్నా నయం కాలేదు. దీంతో మనస్తాపం చెంది శుక్రవారం గ్రామ సమీపంలోని మంచినీటి బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. లక్ష్మి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

దొంగలించిన బైక్‌ను పట్టుకున్న పోలీసులు

శంకరపట్నం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి దొంగలించిన బైక్‌ను తీసుకెళ్తుండగా వాహనాల తనిఖీలో భాగంగా శుక్రవారం కేశవపట్నం పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని మొలంగూర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గుండె శివప్రసాద్ అనే వ్యక్తి అనుమానా స్పదంగా బైక్(టీఎస్36జీ750)పై వెళుతున్నట్లు పోలీసులు గమనించారు. శివప్రసాద్‌ను విచారణ చేయగా శంకరపట్నం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బొగోతం రాకేష్ ఇంటి ఎదుట పార్కింగ్ చేసి ఉన్న బైక్‌ను బండారి రాజశేఖర్‌తో కలిసి దొంగలించినట్లు ఒప్పుకున్నాడు. ఏ1 బండారి రాజశేఖర్ పరారీలో ఉన్నాడని, ఏ2 శివప్రసాద్ వద్ద ఉన్న బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు. శివప్రసాద్‌ను అరెస్టు చేసి హుజూరాబాద్ కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

హుజూరాబాద్‌రూరల్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి) : మండలంలోని శాలపల్లి ఇందిరానగర్ గ్రామం మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం రాత్రి సీఐ తిరుమల్‌గౌడ్ పట్టుకున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నందుకు గాను ట్రాక్టర్ సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

చిన్నకలువల ఎల్లమ్మ గుడిలో చోరీ

సుల్తానాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన్న కలువల గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయంలో చోరీ జరిగింది. శుక్రవారం ఉదయం దొంగతనం విషయం వెలుగుచూసింది. ఎల్లమ్మతల్లి మెడలో ఉన్న బంగారు పుస్తెతో పాటు భక్తులు మొక్కులు చెల్లించుకున్న వెండి పడిగెను ఎత్తుకుపోయారని గౌడకులస్థులు తెలిపారు. శుక్రవారం ఉదయం పోలీసులు గుడికి వచ్చి పరిశీలించారు.

మల్యాలలో చోరీ



ఇంట్లో చిందర వందరగా పడేసిన వస్తువులు

చందుర్తి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్యాలకు చెందిన పల్లికొండ సత్తవ్వ ఇంట్లో చోరీ జరిగింది. సత్తవ్వ వారం రోజుల క్రితం ఇంటికి తాళంవేసి సిరిసిల్లలోని పెద్దకొడుకు ఇంటికి వెళ్లింది. శుక్రవారం ఇంటికి తిరిగి వచ్చేసరికి తలుపుల తాళం పగలగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళం పగలగొట్టి లక్ష రూపాయలతోపాటు తులం బంగారం చోరీకి గురైనట్లు గుర్తిం చింది. ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శంకర్ తెలిపారు.

అదనపు కట్నం కేసులో భర్తకు ఏడాది జైలు శిక్ష

వేములవాడ టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్తకు ఏడాది జైలు శిక్షతోపాటు రూ.2వేల జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతి శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బోయినపల్లి మండలం తడగొండకు చెందిన మహేందర్‌కు గంగాధర మండలం పిట్టలపల్లికి చెందిన మమతతో 2011లో వివాహమైంది. కొన్నేళ్ల తర్వాత మహేందర్ అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేధింపులకు గురిచేశాడు. వేధింపులు భరించలేక 2017లో బోయినపల్లి పోలీస్ స్టేషన్లో మహేందర్‌పై బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో మహేందర్‌కు శిక్ష విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామానికి చెందిన పత్తి భూమయ్య(54) అనే వ్యక్తి అనారోగ్యంతో శుక్రవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొత్తపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భూమయ్య శుక్రవారం మధ్యాహ్నం గ్రామంలోని పాత ఇంటికి వెళ్లి తలుపులు బిగించుకుని ఇంటిలోని దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు భూమయ్య కొడుకు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పోలీసుల విధులను ఆటంకపరిచిన ఇద్దరిపై కేసు

కరీంనగర్ క్రైం, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): నగరంలోని గణేష్ నగర్‌లో గురువారం రాత్రి పోలీసు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఏఎస్‌ఐ ఎండీ నజీమొద్దీన్, మరో కానిస్టేబుల్, హోంగార్డుల విధులను ఆటంకపరచి దుర్భాషలాడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం... గణేష్‌నగర్‌లో ఒక కారు పోలీసు సైరన్‌తో తిరుగుతున్నట్లు బ్లూకోల్ట్స్ పోలీసులకు సమాచారం అందింది. అక్కడికి ఏఎస్‌ఐ బృందం వెళ్లి కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులను బ్రీత్‌ఎనలైజర్‌తో పరీక్షించేందుకు ప్రయత్నించారు. అందుకు వారు నిరాకరించటంతోపాటు దుర్భాషలాడారని, విధులను ఆటంకపరిచారని ఏఎస్‌ఐ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు బానోతు రాజేందర్, మాలోతు శేఖర్‌పై కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.



తోటలో నుంచి మార్కెట్‌కు కూరగాయలను తరలిస్తున్న రైతులు



బెండ కాయలు తెంపుతున్న రైతులు

కూరగాయల సాగుకు కేరాఫ్ బంజేరుపల్లి



మామిడి తోటలో అంతర్ పంటగా కాలిఫ్లవర్ వేసిన రైతులు

● ఏక కాలంలో రెండు పంటలతో అధిక లాభాలు పొందుతున్న రైతులు

ధర్మారం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మిగతా పంటల కంటే కూరగాయల సాగు కొంత కష్టంతో కూడుకున్నది. నిత్యం పురుగు, వైరస్ ఆశించి నష్టం కలిగిస్తాయి. అయినప్పటికీ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని బంజేరుపల్లికి చెందిన రైతులు ఇష్టంతో కూరగాయలు పండిస్తున్నారు. అంతేకాకుండా ప్రతి సీజన్‌లోనూ ఏక కాలంలో రెండు రకాల పంటలు పండించేలా ప్లాన్ చేసుకుంటూ అధిక లాభాలు పొందుతున్నారు. గ్రామంలోని చాలా మంది రైతులు టమాట, అలసంద, చిక్కుడు, బీర, బెండ, వంకాయతో పాటు అధిక లాభాలు తెచ్చిపెట్టే కాలిఫ్లవర్‌ను అంతర పంటగా సాగు చేస్తున్నారు.



ఆయిల్‌పామ్ తోటలో అంతర్ పంటగా టమాట నారు

● అంతర్ పంటలతో అధిక లాభాలు..

కూరగాయల సాగులో బంజేరుపల్లి గ్రామరైతులు వినూత్న పద్ధతులను పాటిస్తున్నారు. ఏక కాలంలో రెండు పంటలు సాగు చేయడం అలవాటు చేసుకున్నారు. మామిడి, ఆయిల్‌పామ్ తోటలో అంతర్ పంటలుగా కాలీఫ్లవర్, టామట పండిస్తున్నారు. అలాగే తీగ జాతి పంటలైన బీర, చిక్కుడు పబ్బులను రెండు పంటలకు పనికి వచ్చేలా ఏర్పాటు చేస్తున్నారు. మొదట బీర నారు పెట్టి, 20 రోజుల తర్వాత అదే స్థానంలో చిక్కుడు నారు పెడుతారు. సాధరణంగా బీరకాయలు 2 నుంచి 4 నెలల వరకు కాస్తాయి. అవి పూర్తి అయ్యేలోపు చిక్కుడు కాయలు కాస్తాయి. ఇలా ఒకే స్థలంలో రెండు పంటలు తీస్తూ లాభాల సాధిస్తున్నారు.

● ఏక కాలంలో రెండు పంటలు..



గత 10 సంత్సరాలుగా కూరగాయలు సాగు చేస్తున్నాను. కష్టంతో కూడకున్న పంటలు అయినప్పటికీ ఇష్టంతో చేస్తున్నాను. ఒకే సమయంలో రెండు పంటలు తీయడం నాకు అలవాటు. మామిడి, ఆయిల్‌పామ్ తోటల్లో అంతర్ పంటలుగా టమాట, కాలీఫ్లవర్ పండిస్తాను. అలాగే బీర, చిక్కుడు కాయలు ఒకదాని వెంట ఒకటి కాసేలా ప్లాన్ చేసుకుంటాను.

- గడ్డం ప్రభాకర్‌రెడ్డి

● ఐదు ఎకరాల్లో పండిస్తాం..



మేము ప్రతి సంవత్సరం 3 నుంచి 5 ఎకరాల్లో కూరగాయలు పండిస్తాం. నేను, నా భర్త కష్టపడి పనిచేస్తాం. బెండ, చిక్కుడు తెంపేటప్పుడు మాతో పాటు కైకిల్లోను పెట్టి తెంపుతాం. తోటల నుండి మేన్ రోడ్ల వరకు బండ్లపై కూరగాయలు తరలిస్తాము. అక్కడి నుండి బేరగాల్లు వచ్చి తీసుకెళ్లారు. ఒక ఎకరానికి లక్ష వరకు సంపాదిస్తాం.

- గడ్డం జమున-మల్లారెడ్డి

లైన్ క్లియర్..

● రామగుండంలో వంద పడకల ఈఎస్‌ఐ ఆసుపత్రి
● 30వేల కుటుంబాలకు ప్రయోజనం...
● రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిన కేంద్రం

కోల్‌సిటీ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రామగుండంలో పెండింగ్‌లో పడ్డ 100పడకల ఈఎస్‌ఐ ఆసుపత్రి నిర్మాణానికి లైన్ క్లియర్ అయ్యింది. ఆసుపత్రి ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినట్టు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రానికి చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. కేంద్రం గతంలో రామగుండానికి 100పడకల ఈఎస్‌ఐ ఆసుపత్రి మంజూరు చేసింది. అప్పటి ప్రభుత్వం స్థలం ఇవ్వకపోవడంతో ఆసుపత్రి ఏర్పాటు పెండింగ్‌లో పడింది. జాప్యం జరుగడంతో ఏర్పాటు ప్రక్రియ మూలన పడంది. రామగుండం పట్టణంలోని ఈఎస్‌ఐ డిస్పెన్సరీ స్థలంప్రాంగణంలోనే ఆసుపత్రి ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. తాజాగా సవరించిన అంచనాలతో ఆసుపత్రి నిర్మాణం చేయనున్నారు. ఈ ఆసుపత్రి నిర్మాణం జరిగితే సూపర్ స్పెషాలిటీ వైద్యం ఈఎస్‌ఐ ఖాతాదారుల కుటుంబాలకు లభించనున్నాయి. ప్రస్తుతం ఈఎస్‌ఐ ఖాతాదారులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రామగుండం ప్రాంతంలో సింగరేణి, ఎన్‌టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్, మున్సిపల్ కార్పొరేషన్ ఇతర ప్రైవేట్ సంస్థలతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోని సుమారు 30వేల మంది కార్మిక కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నది. అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం, ఈఎస్‌ఐ కార్పొరేషన్లు ఆసుపత్రి నిర్మాణం తరువాత మరిన్ని నిధులు మంజూరు చేసే అవకాశం ఉంది. త్వరలోనే నిధుల విడుదలకు సంబంధించి జీవో విడుదల కానున్నది.

● సీఎం విజ్ఞప్తి మేరకు నిర్ణయం...

రామగుండం ఈఎస్‌ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుతానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రి నిర్మాణానికి అన్ని రకాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆసుపత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం లైన్ క్లియర్ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రి, శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు.

-ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

ఉయ్యాల ఉరితాడైంది..

● ఉయ్యాల మెడకు చుట్టుకుని బాలిక మృతి

మానకొండూర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): శుభకార్యానికి వచ్చి ఇంట్లో ఉన్న చీరతో కట్టిన ఉయ్యాల ఊగుతూ అదే చీర మెడకు ఉరిపడి ఓ బాలిక మృతి చెందింది. కరీంనగర్‌లోని వావిలాలపల్లికి చెందిన సైరున్నీషా-ముజఫర్ దంపతులకు కుమార్తె ఆయేషా తబుస్సం (14). సైరున్నీషా తన స్వగ్రామమైన కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని లక్ష్మీపూర్‌లో తన తమ్ముడి వివాహం ఉండటంతో కుటుంబంతో కలసి గ్రామానికి వెళ్లింది. శుక్రవారం ఇంట్లో వారందరూ పనిలో ఉండగా రేకుల షెడ్డులో చీరతో కట్టిన ఉయ్యాలలో ఆయేషా తబుస్సం ఊగుతూ మెడకు చుట్టుకొని ఉరిపడింది. తల్లి రేకుల షెడ్డులోకి వచ్చి చూసే సరికి మెడకు ఉరిపడడాన్ని గమనించి కేకలు వేసింది. దీంతో కుటుంబ సభ్యులు ఆయేషాను 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే తబుస్సం మృతి చెందిందని తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నిట్టూరు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దపల్లి రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డిసెంబరు 1న కబడ్డీ అసోసియేషన్ ఉమెన్స్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిట్టూరు పాఠశాల నుంచి ముక్కెర సంధ్య, జంజిరా రూప ప్రియ, అట్ల సంకీర్తన, బొంకూరి వెన్నెల పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. హైదరబాద్ లాల్‌బహదూర్ స్టేడియంలో ఈనెల 7,8,9,10 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు లక్ష్మయ్య తెలిపారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీ కుంభాల సుధాకర్, పీఈటీ పాల్గొన్నారు.

గోదావరిఖనిలో 25క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత...

కోల్‌సిటీ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని నుండి మహా రాష్ట్రకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం రాత్రి గోదావరిఖని గంగానగర్ వద్ద రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐరాజేష్ ఆధ్వర్యంలో నమ్మదగిన సమాచారం మేరకు గోదావరి వంతెన వద్ద తనిఖీ జరిపారు. గోదావరిఖని నుంచి టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్నారు. 25క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకుని డ్రైవర్ అంజనిని అదుపులోకి తీసుకున్నారు.

సుందిల్లలో..

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): రామగిరి మండలం సుందిల్ల గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం గోదావరిఖని టూటౌన్ పోలీసులు పట్టుకు న్నారు. సుందిల్ల నుంచి గోదావరిఖని వైపు ఆటోలో తరలిస్తున్న రెండు క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన చింతల రాకేష్ గ్రామాల్లో ప్రజల వద్ద తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు విక్రయించేందుకు తరలిస్తున్న క్రమంలో పట్టుబడినట్టు పోలీసులు తెలిపారు. ఆటోను అదుపులోకి తీసుకుని రాకేష్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

స్నేహితురాలి కోసం వెళ్లి....

ఆసుపత్రిలో తలదాచుకున్న విద్యార్థిని

● ట్రేస్ చేసి పట్టుకున్న పోలీసులు



నిజామాబాద్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థినితో సీఐ, పోలీస్ సిబ్బంది, బంధువులు

మెట్‌పల్లిటౌన్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి) : పాఠశాల నుంచి అదృశ్యమైన పదోతరగతి విద్యార్థినిని మెట్‌పల్లి పోలీసులు ట్రేస్ చేసి శుక్రవారం పట్టుకున్నారు. స్నేహి తురాలిని కలిసేందుకు వెళ్లి ఫోన్ నెంబర్ దొరకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో తలదాచుకుంది. చివరకు విద్యార్థిని తనతాతకు ఫోన్ చేయడంతో ఆనంబర్ ఆధారంగా పోలీసులు ట్రేస్ చేసి విద్యార్థిని అక్షరను పట్టుకోవడంతో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. బాలిక అదృశ్యం పట్టణంలో కలకలం రేపడంతో మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి గురువారం నుంచి ముమ్మర చర్యలు చేపట్టారు. పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అక్షర గురువారం మధ్యాహ్నం తన స్నేహితురాలిని కలిసేందుకు పాఠశాల నుంచి నేరుగా మెట్‌పల్లి బస్‌స్టాండ్‌లో నిజామా బాద్ బస్సు ఎక్కింది. నిజామాబాద్ బస్టాండ్‌లో దిగిన అనంతరం తన స్నేహితురాలి అడ్రస్ దొరకకపోవడంతో అక్కడే రాత్రి ఓ ఆసుపత్రిలో తలదాచుకుంది. శుక్రవారం ఉదయం తన తాతకు ఫోన్ చేసి స్నేహితురాలి నెంబర్ ఇవ్వాలని కోరింది. నెంబర్ దొరకకపోవడంతో ఇవ్వలేదు. అప్పటికే విద్యార్థిని కనిపించడం లేదని తెలియడంతో వెం టనే ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపి సంబంధిత నెంబర్ పోలీసులకు తె లుపడంతో సీఐ నిరంజన్‌రెడ్డి నెంబర్‌ను ట్రేస్ చేసి నిజామాబాద్‌లో ఉన్నట్లు గుర్తిం చారు. వెంటనే సీఐ నిజామాబాద్ ట్రాఫిక్ ఎస్‌ఐ సంజీవ్‌ను అప్రమత్తం చేసి బస్టాండ్‌లో బాలికను పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. హుటాహుటిన మెట్‌పల్లి సీఐ, మ ల్లాపూర్ ఎస్‌ఐ కిరణ్‌కుమార్ నిజామాబాద్ వెళ్లి బాలికను తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

షాజాపూర్‌లో రాఘవపూర్ కళాకారుల ఒగ్గు డోలు ప్రదర్శన



మధ్య ప్రదేశ్‌లో ఒగ్గుడోలు ప్రదర్శిస్తున్న రాఘవపూర్ కళాకారులు

పెద్దపల్లి రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : మధ్యప్రదేశ్ రాష్ట్రం షాజాపూర్‌లో గంగౌర్ ఉత్సవ్ పేరుతో ఈనెల 5న నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి పెద్దపల్లి జిల్లా మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన ఓంకార్ ఒగ్గుడోలు కళాబృందం ఆధ్వర్యంలో ప్రదర్శన ఇచ్చారు. టీం లీడర్ కుంట సదయ్య, కుంట రాజ్‌కుమార్, కుంట సదయ్య, ఈరు రమేష్, జంగిలి పోచాలు, కుంట సిద్ధార్థతో పాటు 15 మంది కళాకారులు పాల్గొన్నారు.

మెకానికల్ విభాగమే కీలకం..

● ఆర్‌ఎఫ్‌సీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ ఠాకూర్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఎఫ్‌సీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్

రామగిరి, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్ విద్యలోని ప్రతి బ్రాంచ్‌ల్లో మెకానికల్ విభాగమే కీలకమని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ ఠాకూర్ అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మెకానికల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన అర్డోబోటిక్స్ రోబోటిక్స్‌పై రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయస్థాయి వర్క్‌షాప్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ విభాగంలో మెకానికల్‌కు ప్రాధాన్యత తగ్గినా విద్యార్థులు అధైర్య పడవద్దన్నారు. ప్రతి విభాగంలోనూ మెకానికల్ విభాగం ప్రాముఖ్యత, ప్రాధాన్యం ఉంటుందన్నారు. సివిల్, ఎలక్ట్రికల్, మైనింగ్ బ్రాంచ్‌లన్నీ మెకానికల్ బ్రాంచ్‌పై ఆధారపడినవేనని పేర్కొన్నారు. మెకానికల్ విద్యార్థు లకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. మంథని జేఎన్టీయూ కళాశాలకు ఎలాంటి సహాయ సహకారాలైనా అందించడానికి ఆర్‌ఎఫ్‌సీఎల్ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ సతీష్‌పడినాల్, శేఖర్ లాల్, ఫ్యాకల్టీ సలహాదారు పి. స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ బి. లోకేష్, శ్రీనాథ్, లావణ్య, సంగీత, ఇతర కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

9న ఉమ్మడి జిల్లా అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలు


కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్-14 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలను ఈనెల 9న నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని కరీంనగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(కేడీసీఏ)నెట్స్‌లో ఉదయం 8 గంటల నుంచి ఈ పోటీలను నిర్వహించనున్నామని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి ఆగమ్‌రావు, ఎన్ మురళీధర్‌రావు, ఉపాధ్యక్షులు కె మహేందర్‌గౌడ్, పి మనోహర్‌రావు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తిగల క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో హాజరుకావాలని కోరారు. క్రీడాకారులు సెప్టెంబరు 1, 2010 నుంచి ఆగస్టు 31, 2012 లోపు జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెలెక్షన్ ఇన్‌చార్జి సీహెచ్ అజిత్‌రావు, బి శ్రావణ్‌కుమార్‌లను 8688768775 నంబరులో సంప్రదించాలని సభ్యులు సూచించారు.

రాష్ట్ర స్థాయి మానేటి లఘుచిత్ర పోటీల పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ కల్చరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని లఘు చిత్ర కళాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, కరీంనగర్ ఫిలిం సొసైటీ, తెలంగాణ లఘు చిత్ర నిర్మాతల మండలి సంయుక్తంగా రాష్ట్రస్థాయి మానేటి లఘు చిత్ర పోటీలను నిర్వహిస్తోంది. శుక్రవారం కరీంనగర్ ఫిలింభవన్‌లో పోటీల ప్రచార పోస్టర్‌ను నిర్మాతల మండలి అధ్యక్షుడు తంగెడ అశోక్‌రావు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ షార్ట్ ఫిల్మ్ మేకర్స్‌కు ఈ పోటీలు మంచి అవకాశమని, దీంతో రాష్ట్రస్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. కరీంనగర్ ఫిలిం సొసైటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముజాఫర్ మాట్లాడుతూ డిసెంబరు చివరి వారంలో పోటీలు జరుపుతామని, ఎంట్రీలు పంపడానికి చివరి తేదీ డిసెంబరు 15 అని అన్నారు. ఎంపికైన ఉత్తమ లఘు చిత్రానికి 20,000 నగదు, ద్వితీయ లఘు చిత్రానికి 10,000 నగదు, తృతీయ లఘు చిత్రానికి 5,000 నగదు, ఐదు ప్రోత్సాహక బహుమతుల కింద ఒక్కో చిత్రానికి 1000 రూపాయల చొప్పున అందిస్తామని తెలిపారు. డిసెంబరు చివరి వారంలో కరీంనగర్ ఫిలిం భవన్‌లో జరిగే విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాడిశెట్టి గోపాల్, కందల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగుదామా..జావ

- మారుతున్న ఆహారపు అలవాట్లు
- పెరుగుతున్న జావ విక్రయ కేంద్రాలు



అన్నా చాయ్ తాగుదామా. ఇది అప్పుడు. అన్నా జావ తాగుదామా. ఇది ప్రస్థుతం ట్రెండ్..రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం అందుకే జనం జావ వైపు మళ్లుతున్నారు. కుప్పలు కుప్పలుగా చాయ్ విక్రయ కేంద్రాల్లా జావ విక్రయ కేంద్రాలు కూడా మెల్ల మెల్లగా ఊపందుకుంటున్నాయి. కరోనా తరువాత జనాల్లో వచ్చిన రకరకాల అనారోగ్య సమస్యలు ఎంతో కొంత మార్పులైతే తీసుకొచ్చింది. కాఫీ,టీలకు బదులు జావ తీసుకోవడం అలవాటు చేసుకుంటున్నారు. ఉదయాన్నే వ్యాయామం చేయడం ఆ తరువాత జావ తీసుకోవడం దినచర్యలో భాగమైపోయింది. రోజురోజుకూ జావ తీసుకునే వారి సంఖ్య పెరిగిపోవడంతో జావ సెంటర్లు కూడా క్రమ క్రమంగా పెరుగుతున్నాయి.

జగిత్యాల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలలోని పలు ప్రాంతాల్లో జనం జావ తోవ పడుతున్నారు. 'టీ' కి ప్రత్యామ్నాయంగా జావ తీసుకుంటున్నారు. ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి జనాల్లో ఆహారపు అలవాట్లు రోజు రోజుకూ మారుతున్నాయి. కరోనా సమాజానికి సరికొత్త ఆరోగ్య పాఠాలు నేర్పింది. వైద్యరంగానికి సంబంధించి అనేక విషయాలు తెలిపి పాటించేలా చేసింది. ఆహారపు అలవాట్లను మార్చింది. వ్యాయామ సాధనను పెంచింది. ఇలా అనేక రకాలుగా మార్పులు తెచ్చింది. అందుకే నిత్యం ఆరోగ్యానికి మేలుచేసే ఆహార కేంద్రాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. గతంలో ఉదయం లేవగానే చాలామంది టీ, కాఫీ తోనే దినచర్య ప్రారంభించే వారు. కరోనా తరువాత గ్రీన్‌టీ, లేమన్ టీకి మారారు. ప్రస్తుతం మిల్లెట్ మాల్ట్, జావ ట్రెండ్ నడుస్తోంది. బరువు పెరగకుండా దీర్ఘకాలిక వ్యాధులు సోకకుండా జావ ఉపయోగపడుతుందని చాలా మంది దీనిపై ఆసక్తి చూపిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో జావవ విక్రయ కేంద్రాలు అందుబాటులోకి రావడంతో స్థానికులు తాగేందుకు ఇష్టపడుతున్నారు.

'టీ'కి ప్రత్యామ్నాయంగా...

ఉదయం సాయంత్రం వ్యాయామం చేసిన అనంతరం సాధకులందరూ స్నేహితులు కలుసుకున్నా.. కాలక్షేపం చేయాలన్నా మొదటి వరకు టీ(చాయ్)కి ప్రాధాన్యం ఇచ్చేవారు. ఆయా కేంద్రాల్లో సరదగా గడుపుతుండేవారు. ఆతర్వాత లెమన్, గ్రీన్‌టీ కేంద్రాల బాట పట్టారు. ఇప్పుడు జిల్లా కేంద్రంతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి తదితర ప్రాంతాల్లో నూత నంగా అందుబాటులోకి వచ్చిన జావ విక్రయకేంద్రాల వైపు చూస్తున్నారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ కేంద్రాలకు గిరాకీ సైతం బాగానే ఉంది. ఉదయం 6గంటలకు మొదలైతే రాత్రి 9గంటల వరకు జావ కేంద్రం కొనసాగుతుండడం గమనార్హం.

ఇంట్లోనూ సిద్ధం చేసుకునేలా...

జావ తాగాలని కాకుండా సొంతంగానూ సిద్ధం చేసుకునేలా జావ డబ్బాలు విక్రయిస్తున్నారు. వేడి నీటిని కాచి సరిపడా పౌడర్‌ను కలిపేస్తే జావ తయారవుతుంది. ఈ జావ రుచి చూసిన పలువురు ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారు. ఇంట్లోనే సిద్ధం చేసుకుంటున్నారని కేంద్రం నిర్వాహకులు చెబుతున్నారు.





జగిత్యాలలో జావ విక్రయకేంద్రాల వద్ద జనం

ఆరోగ్యంగా ఉండడానికే...



ఆరోగ్యంగా ఉండడానికి జావ తాగుతున్నారు. నూనెలో కాచిన పదార్థాలు, టీ, కాఫీ కంటే జావ కొంత ఆరోగ్యాన్ని ఇస్తుంది. ప్రస్తుత రోజుల్లో రకరకాల అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అందుకే చాలా మంది ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నారు. ఇందులో భాగంగానే జావ తాగడానికి ఇష్టపడుతున్నాను.

- రవి మెకానిక్, జగిత్యాల

ప్రతీ రోజు సాయంత్రం జావ తీసుకుంటా



కొంత కాలంగా ప్రతీ రోజు సాయంత్రం జావ తీసుకుంటున్నాను. జావ తాగడం వల్ల ఆరోగ్యం బాగుంటుంది. టీ, కాఫీల కన్నా ఎంతో శ్రేయస్కరం ఇది. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. కడుపులో కూడా చాలా తేలికగా ఉంటుంది. రోజంగాఉల్లాసంగా, ఉత్సాహంగా అనిపిస్తోంది. అందుకే జావ తాగుతున్నాను.

- తిప్పబత్తుల లక్ష్మీనారాయణ, జగిత్యాల

రామగుండం ఎన్టీపీసీలో డైరెక్టర్ రవీంద్ర పర్యటన

- కోల్ భవన్, హెరిటేజ్ భవనాల ప్రారంభం



ఎన్టీపీసీ హెరిటేజ్‌భవన్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్ రవీంద్ర

జ్యోతినగర్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ డైరెక్టర్ (ఆపరేషన్స్) రవీంద్రకుమార్ శుక్రవారం రామగుండం ప్రాజెక్టులో పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఇక్కడికి వచ్చిన డైరెక్టర్ రవీంద్రకు ఆర్‌ఈడీ కేదార్ రంజన్‌పాడు, ఇతర అధికారులు స్వాగతం పలికారు. తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టీఎస్‌టీపీపీ)లో నిర్మించిన కోల్‌శక్తి భన్‌ను డైరెక్టర్ ప్రారంభించారు. అనంతరం రామగుండం ఎన్టీపీసీలో ఏర్పాటు చేసిన హెరిటేజ్ భవన్‌ను ఆయన ప్రారంభించారు. తెలంగాణ ఎన్టీపీసీ ప్రాజెక్టు-1వ యూనిట్ కంట్రోల్‌ను డైరెక్టర్ పరిశీలించారు. కొత్తప్రాజెక్టు పనితీరును అడిగి తెలుసుకున్నారు. తరువాత 2600 మెగావాట్ల రామగుండం ప్రాజెక్టు స్టేజ్-1లోని 200 మెగావాట్ల 1వ యూనిట్ కంట్రోల్ రూంను పరిశీలించి సూచనలు చేశారు.

● ఎన్టీపీసీ భవిష్యత్ సారథులు ఈటీలే..

దేశానికి వెలుగులనందిస్తున్న ఎన్టీపీసీకి భవిష్యత్ సారథులు కొత్తగా చేరిన ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(ఈటీ)లేనని డైరెక్టర్ రవీంద్ర కుమార్ అన్నారు. తన పర్యటనలో భాగంగా ప్రాజెక్టులో శిక్షణ తీసుకుంటున్న యువ ఈటీలతో డైరెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ప్రపంచ స్థాయి సంస్థగా గుర్తింపు పొందిన ఎన్టీపీసీని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలన్నారు. సీనియర్ అధికారుల మార్గదర్శనంలో తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకొని ఎన్టీపీసీలో కొత్త ఆవిష్కరణలు చేయాలని ఈటీలను కోరారు. ప్రాజెక్టులను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని అంశాలను నేర్చుకోవాలని డైరెక్టర్ రవీంద్ర కోరారు. అనంతరం డైరెక్టర్ గుర్తింపు యూనియన్, ఇతర యూనియన్ల నాయకులు, అధికారుల సంఘం, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘాలతో సమావేశమయ్యారు. కాగా, శనివారం డైరెక్టర్(ఆపరేషన్స్) 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టును సందర్శించనున్నారు. అనంతరం దక్షిణాది రాష్ట్రాల ఎన్టీపీసీ ప్రాజెక్టుల ఆపరేషన్స్ విభాగం అధికారులు, హెచ్‌ఓపీలతో జరిగే సదస్సులో డైరెక్టర్ పాల్గొంటారు. డైరెక్టర్ వెంట ఈడీ(ఆపరేషన్స్) మనోహర్, ఆర్‌ఈడీ కేదార్ రంజన్ పాడు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు

కళ్యాణ్‌నగర్, డిసెంబరు 6(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని విఠల్ నగర్‌లోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట శుక్రవారం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు ఆందోళనకు దిగారు. రామగుండం ప్రాజెక్టు నుంచి అల్లూరు సెక్టార్ విఠల్‌నగర్4(2) కోడ్ నెంబర్ 113 అంగన్‌వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న టీచర్ భాగ్యలక్ష్మి బదిలీపై వెళ్లింది. అదే కేంద్రంలో 13సంవత్సరాలుగా జగదీశ్వరీ హెల్పర్‌గా పనిచేస్తోంది. పదో తరగతి ఉత్తీర్ణత పొందిన జగదీశ్వరీ తనకు టీచర్‌గా అవకాశం కల్పించాలని కోరగా అందుకు నిరాకరించి. మార్కండేయకాలనికి చెందిన హెల్పర్‌కు టీచర్‌గా ఇవ్వటంపై ఆందోళనకు దిగారు. ప్రజావాణిలో కలెక్టర్‌కు జగదీశ్వరీ ఫిర్యాదు చేసింది. అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో సీడీపీవో కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

జూలపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వడుకాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని హరిక్రిష్ణ అనే విద్యార్థి ఉమ్మడి జిల్లా స్థాయిలో అండర్17 విభాగంలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ పోటీలలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పీడీ మహేందర్ తెలిపారు. ఈనెల7,8,9 తేదీలలో ఆర్మూర్‌లో నిర్వహించే పోటీలలో హరిక్రిష్ణ పాల్గొననున్నట్లు తెలిపారు.

వైభవంగా అయ్యప్ప ఆరట్టు ఉత్సవం



రాయికల్‌లో ఉత్సవమూర్తుల శోభాయాత్ర



కోరుట్లలో ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న స్వాములు

కోరుట్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కోరుట్ల పట్టణంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం అంబరాన్నంటిం ది. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన స్వామి వారి రథోత్సవం వైభవంగా సాగింది. అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలను నిర్వహిం చారు. ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించి మహదేవ స్వామి దేవాలయానికి భజన కార్యక్రమాలతో తీసుకొచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న కోనేరులో గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వాములకు జలాభిషే కంతో పాటు పంచామృత అభిషేకాలను వేదపండితులు పాలెపు రామకృష్ణ శర్మ, పాలెపు భరద్వాజ్ శర్మ, వినయ్ శర్మ, త్రిపాఠి శర్మ, మంత్రోచ్ఛారణల మధ్య జరిపారు. ఉత్సవ విగ్రహాలకు అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరణ నిర్వహించారు. రథోత్సవాన్ని అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు గట్ల ఆనంద్, క్రాంతి, జుంబర్తి రమేష్, తోట రాజు, సభ్యులు పాల్గొన్నారు.

రాయికల్ : అయ్యప్ప ఆరట్టు ఉత్సవం రాయికల్‌లో శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. స్థానిక అయ్యప్ప ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి ఆలయం నుంచి శోభాయాత్ర నిర్వహించారు. అయ్యప్ప దీక్షా పరుల నృత్యాలు, శరణుఘోషతో రాయికల్ మారుమోగింది. శోభాయాత్రలో మహిళలు మంగళహారతులతో స్వాములకు స్వాగతం పలికారు. ఉత్సవమూర్తులకు పెద్ద చెరువులో చక్రస్నానం అనంతరం తిరిగి ఆలయానికి తీసుకువెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ పూజారి మునుగోటి సత్యనా రాయణశర్మ, సాయి శర్మ, ఆరట్టు ఉత్సవ దాత సత్యనారాయణ, గురుస్వాములు సింగని రమేష్, మచ్చ శ్రీధర్, శ్రవణ్, శ్రీను. అజయ్, సత్యం, శ్రీను, రాజు, సాయికృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



రాజన్న దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు

వేములవాడ కల్చరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. గురువారం రాత్రి రాజన్న క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఉదయం కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించి ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. అనంతరం క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు పార్వతిపరమేశ్వరులను దర్శించుకున్నారు. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయాల్లో కుంకుమ పూజల్లో పాల్గొన్నారు.

ధర్మపురి గోదావరి వద్ద మల్లన్న భక్తులు..



గోదావరి నది వద్ద స్నానాలు ఆచరిస్తున్న మల్లన్న భక్తులు

ధర్మపురి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి గోదావరి నది వద్ద శుక్రవారం మల్లన్న భక్తుల రద్దీ పెరిగింది. సట్టి వారోత్సవాలను పురస్కరించుకుని భారీగా భ క్తులు తరలి వచ్చి గోదావరిలో స్నానాలు చేశారు. నదీ జలాలతో విగ్రహాలను శుభ్రం చేసి పూజించారు. ఇక్కడి నుంచి తమ గ్రామాల్లో మల్లన్న పట్నాలు వేసుకు నేందుకు తిరుగు ప్రయాణం అయ్యారు. పట్నాలు వేసిన మరునాడు వేములవాడ, కొమరవెల్లి, ఓదేల, ఐనవోలు ఆలయాలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తున్నది.

ప్రత్యేక తరగతులు... లక్ష్యం వైపు పరుగులు

- పుస్తకాలతో కుస్తీ పడుతున్న పదోతరగతి విద్యార్థులు
- వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి

హుజూరాబాద్‌రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించేందుకు విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. ప్రభుత్వ పాఠశాల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ లక్ష్యం వైపు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. మెరుగైన ఫలితాలు రాబట్టాలని ఉపాధ్యాయులు విద్యార్థులతో సాధన చేయిస్తున్నారు. వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళిక సిద్ధంచేసి పాఠ్యాంశాల వారీగా అమలు చేస్తున్నారు.

● సందేహాలను నివృత్తి చేస్తూ ..

పదో తరగతి పరీక్షలు సమీపంలో ఉండటంతో ఆయా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. ఉదయం, సాయంత్రం ఒక్కో సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థులను గ్రూపుల వారీగా విభజించి పాఠ్యాంశాలను పునఃశ్చరణ చేయిస్తున్నారు. గతంలో నిర్వహించిన వార్షిక పరీక్షల ఆధా రంగా పాత ప్రశ్నపత్రాలతో పరీక్షలు నిర్వహిస్తూ సమగ్ర మూల్యాంకనం చేస్తున్నారు. చదువుతున్న వేళ వారికి వస్తున్న సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తిస్తూ.. ఆయా విభాగాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తూ ఉత్తీర్ణతశాతం పెంచడమే లక్ష్యంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

● అల్పాహారం కోసం విద్యార్థుల ఎదురుచూపులు

ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ కొనసాగుతోంది. ఉదయం విద్యార్థులు హడావిడిగా ఏమీ తినకుండా వస్తున్నారు. మధ్యాహ్న భోజనంతో ఆకలి తీర్చుకుంటున్నారు. సాయంత్రం అల్పాహారం దొరకకపోవడంతో ప్రత్యేక తరగతుల వేళ విద్యార్థులు అలమటిస్తున్నారు. దాతలు ఎవరైనా స్పందించి విద్యార్థుల సౌలభ్యం కోసం అల్పాహారం ఏర్పాటు చేయాలని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు కోరుతున్నారు.



చెల్పూర్ జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు

ప్రధాన పరీక్షల భయం తొలగింది



ఆంగ్లం, గణితం, సామాన్యశాస్త్రం అంటే భయం ఉండేది. ప్రత్యేక తరగతుల వల్ల భయం తొలిగిపోయింది. ఉపాధ్యాయులు మా సందేహాలను చక్కగా నివృత్తి చేస్తున్నారు. ఆంగ్లంలో వ్యాకరణం, సామాన్యశాస్త్రంలో చిత్రపటాలు, గణితంలో సూత్రాలపై పట్టు సాధించి వార్షిక పరీక్షల నాటికి పూర్తిగా సన్నద్ధమవుతాం. మంచి గ్రేడ్లు సాధిస్తాం.

- మౌనిక, పదో తరగతి విద్యార్థి, సిర్సపల్లి

గ్రూపులుగా విభజించి చెబుతున్నారు



ఆయా పాఠ్యాంశాల్లో మా ప్రతిభను గుర్తించి గ్రూపులుగా బోధన చేస్తున్నారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులు రాణించేలా ఒకటికి రెండుసార్లు బోధన చేస్తున్నారు. స్లిప్ టెస్టుల ఆధారంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి గ్రూపులుగా విభజించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నోట్స్ అందజేస్తున్నారు.

-సూత్రాల హర్షిత్, పదో తరగతి విద్యార్థి, జడ్పీహెచ్‌ఎస్ చెల్పూర్

ఉత్తమ ఫలితాలు సాధించేందుకు



విద్యార్థులకు పదో తరగతి ఎంతో కీలకం. ఇక్కడ నుంచి గ్రేడ్లు సాధిస్తేనే భవిష్యత్తులో ఉపయోగపడుతాయి. అందుకు పక్కా ప్రణాళిక రచించుకొని ముందుకు సాగుతున్నాం. గతంలో మాదిరిగా వందశాతం ఫలితాలు రావడంతో పాటు 10 జీపీఏ సాధించే దిశగా సన్నద్ధం చేస్తున్నాం. సంబంధిత ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులు వారి సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. ఉత్తమ గ్రేడు సాధించేలా విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నాం.

- అనురాధ, హెచ్‌ఎం, చెల్పూర్

న్యూస్ బాక్స్

పీహెచ్‌సీ వైద్యాధికారిగా బాధ్యతల స్వీకరణ

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా నయ్యాద సారియ అంజుమ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు స్థానిక వైద్య సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వైద్యురాలు ప్రవంతి ఉన్నారు.

నేటి నుంచి సీఎం కప్ పోటీలు

ఇల్లంతకుంట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సీఎం కప్ ఆటల పోటీలు శనివారం నుంచి ప్రారంభమవుతాయని ఎంపీడీవో శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆదివారాల్లో గ్రామపంచాయతీ స్థాయిలో, 10 నుంచి మండలస్థాయి పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆసక్తి కలిగిన వారు పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు.

నేడు ఆటోల బంద్

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు6 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేటలో శనివారం ఆటోల బంద్ నిర్వహించనున్నట్లు ఆ యూనియన్ నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో బంద్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో తమకు ఉపాధి కరువైందన్నారు. సర్కారు తమను ఆదుకోవాలని కోరారు.

ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు6(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం పదిర-హరిదాస్‌నగర్ గ్రామాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు స్నాక్స్

ముస్తాబాద్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతుగల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల కోసం ముస్తాబాద్ మాజీ ఎంపీపీ జనగామ శరత్‌రావు సహకారంతో పాఠశాల చైర్మన్ ముచ్చర్ల భార్గవి చేతుల మీదుగా శుక్రవారం స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పోతుగల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం రాధికపురావు మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు శరత్‌రావు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- అంబేద్కర్‌కు ఘన నివాళి



సిరిసిల్లలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జిల్లా గ్రంథాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

సిరిసిల్ల టౌన్/సిరిసిల్లరూరల్/చందుర్తి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రం తోపాటు గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. మూడ పల్లిలో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియా డారు. సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, వైస్ చైర్మన్ మల్లేశం, నాయకులు నాగం కుమార్, రామస్వామి పాల్గొన్నారు.

● డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు తెలపాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి, కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ లింగంపల్లి సత్య నారాయణ, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, దళిత సంఘాల నాయకులు సత్యం, శివరాజ్, మురళి పాల్గొన్నారు.

● కాంగ్రెస్ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ప్రకాష్, టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

●సిరిసిల్ల పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ప్రజాప్రతినిధులు పూలతో నివాళులర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి, బీఆర్ఎస్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

● సిరిసిల్ల పట్టణంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూల దండలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్, మాలమహానాడు జాతీయ కార్య దర్శి రాములు, నాయకులు పాల్గొన్నారు.

● యువత అంబేద్కర్ అడుగు జాడల్లో నడవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, నర్సయ్య, బాలరాజు పాల్గొన్నారు.

● సిరిసిల్ల అర్బన్ పరిధిలోని విలీన గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలతోపాటు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడు దడిగెల శ్రావణ్‌రావు, కౌన్సిలర్లు లింగంపల్లి సత్యనారాయణ, భూక్య రెడ్డినాయక్, సత్యవెల్లయ్య లక్ష్మి శంకర్రయ్య, రాజిరెడ్డి, కొక్కిరకాలకార్‌రావు, నాగరాజు గౌడ్, గుండ్ల రమేష్‌రావు, వెంకటరమణరావు, శ్రీనాథ్ రావు, సింగిల్ విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్, వైస్ చైర్మన్ నారాయణగౌడ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: అంబేద్కర్ ఆశయాల సాధనకు పాటుపడదామని మాజీ జడ్పీవైస్ చైర్మన్ సిద్దం వేణు అన్నారు. ఇల్లంతకుంట, ముస్కానిపేట, పొత్తూరు, కంది కట్కూర్, అనంతారం, పెద్దలింగాపూర్ గ్రామాల్లో శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి నిరవహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటి, అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటుగ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ జడ్పీటీసీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరా బేగం తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాల్లం ప్రవీణ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లెల్ల క్రాసింగ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మాజీ ఎంపీటీసీ శ్యాగ దేవేందర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గంభీరావుపేట: గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. గ్రామ పంచాయతీ ఈవో లక్ష్మణ్, నాయకులు ఎర్రోల శంకర్, దోసల చంద్రం, మల్యాల రాజబీర్, రెడ్డిమల్ల రాజనర్సు పాల్గొన్నారు.

వీర్నపల్లి: అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం మండల కేంద్రంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం నాయకులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు.

రుద్రంగి: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

కోనరావుపేట: కోనరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, బీఎస్పీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు మాందాల శ్రీనివాస్, లింబయ్య నదనందం, శాంతి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమరానికి సన్నద్ధం

(5వ పేజీ తరువాయి)

మరోవైపు కాంగ్రెస్‌లోని నేతలు పోటీకి ఎవరికి వారే సిద్ధం అవుతున్నారు. పదేళ్ల తరువాత కాంగ్రెస్ అధికారంలోకి రావడం ద్వారా ఆశావహులు పదవులను అందిపుచ్చుకోవాలనే తాపత్రయంతో ఉన్నారు. రిజర్వేషన్లు అను కూలిస్తే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా పోటీ చేసేందుకు సిద్ధం అవుతు న్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మెజార్టీ సీట్లు సాధించాలనే లక్ష్యంగా ఉన్నారు.

వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదవుతున్నా జిల్లాలో ఎలాంటి అభివృద్ధి లేదని, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యం చెందారని బీఆర్ఎస్ నేతలు ప్రచారం మొదలు పెట్టారు. వీలైన సందర్భాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండ గడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో పదవీ కాలం ముగిసిన స్థానిక సంస్థల్లో మెజార్టీగా బీఆర్ఎస్ ప్రతినిధులే ఉన్నారు. ఈసారి కూడా మాజీ ప్రజాప్రతి నిధులు మళ్లీ బరిలో నిలవడానికి సిద్ధం అవుతున్నారు. రిజర్వేషన్లు ఎలా ఉన్నా తమ కుటుంబ సభ్యులనే బరిలో నిలిపే విధంగా సిద్ధం అవుతున్నారు.

స్థానిక ఎన్నికలపై బీజేపీ దృష్టి

జిల్లాలో బీజేపీ నేతలు స్థానిక ఎన్నికలపై దృష్టి సారించారు. కరీంనగర్ ఎంపీగా కేంద్ర హోం సహాయ మంత్రిగా బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బండి సంజయ్ స్థానిక ఎన్నికలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. తన ఎన్నిక కోసం సహకరించిన నేతలను గెలిపించుకునే లక్ష్యం గా పనిచేస్తారనే చర్చ సాగుతోంది. ఇంతకుముందు వేములవాడ సిరిసిల్ల మున్సిపాలిటీలతోపాటు స్థానిక సంస్థల్లోనూ కొన్ని స్థానాల్లో గెలుపొందారు. ఈ సారి మెజార్టీగా గెలుపొందాలని భావిస్తున్నారు.

అధికారం కోల్పోవడంతో రాద్ధాంతం

గంభీరావుపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అధికారం కోల్పోయినందుకే బీఆర్ఎస్ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు అధికారం పోవడంతో జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలోనే 55 వేల ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు, సోషల్ మీడియా ఇన్‌చార్జి గౌరి శంకర్, నాయకులు మల్యాల రాజబీర్, ప్రభాకర్, సుదర్శ తదితరులు ఉన్నారు.

చెరువు కట్ట భూమి కబ్జా.. రైతుల నిరసన



కట్ట వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

తంగళ్లపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లిలో తుమ్మల కుంట చెరువు కట్ట భూమిని కొంత మంది కబ్జా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుడు చెరువు కట్టను చదును చేసి సుమారు 30 గుంటల స్థలం కబ్జా చేసి ప్రయత్నం చేశారని శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు పోలీస్ స్టేషన్‌లో కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఉన్నత అధికారులు స్పందించాలని, కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కన్నుల పండువగా మహాపడిపూజ

సిరిసిల్ల రూరల్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాయలంలో శుక్రవారం బొందుగుల శ్రీనివాస్ గురుస్వామి ఏర్పాటు చేసిన అయ్యప్ప మహా పడిపూజోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. రావ విద్యాసాగర్ గురుస్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యాసాగర్ నేతృత్వంలో గురుపూజోత్సవం నిర్వహించారు. 18వ సారి శబరిమల యాత్ర చేస్తున్న శ్రీనివాస్ గురుస్వామికి కంకణధారణ జరిపారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలని ఏఎంసీ చైర్‌పర్సన్ సబేరాబేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన శివగౌడ్, బానోతు రాజునాయక్‌లను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. పార్టీ పటిష్టతకు పాటు పడాలన్నారు. నాయకులు నర్సయ్య, రాంరెడ్డి, శ్రీనివాస్, చిన్నలక్ష్మీబుచ్చాగౌడ్, గౌస్ పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతు

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కామారెడ్డి- సిరిసిల్ల ప్రధాన రహదారికి ఆనుకున్న ఉన్న మొదటి బైపాస్ రోడ్డు వద్ద మట్టి కుంగడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలోని సిబ్బంది శుక్రవారం రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టారు. ప్రధాన రహదారి, బైపాస్ రోడ్లను కలిసే వద్ద మట్టిని తొలగించి సీసీ పోయించారు. దీంతో వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అరెస్టులపై మాట్లాడే హక్కు ఆగయ్యకు లేదు

సిరిసిల్ల టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కేసులు, అరెస్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు లేదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్ సిరిసిల్లను ఎలా వచ్చారో ప్రజలకు తెలుసన్నారు. అయ్యను అడ్డం పెట్టుకొని కేటీ మహేందర్‌రెడ్డి వెళ్లాం లాక్కున్న చరిత్ర కేటీఆర్‌ది అని విమర్శించారు. సైకిల్ మీద తిరిగిన బీఆర్ఎస్ నాయకులు పది సంవత్సరాల కాలంలో దోచుకొని ఈ రోజు కార్లలో తిరుగుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల చరిత్ర అందరికీ తెలుసన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్యకు ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి లేదన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మాజీ కౌన్సిలర్లు ఆకునూరి బాలరాజు, ఆడెపు చంద్రకళ, యెల్లె లక్ష్మీనారాయణ, కత్తెర దేవదాస్, రాగుల జగన్, అర్బన్ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ నీలి రవీందర్, మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, నాయకులు వంతడుపుల రాము, కల్లూరి చందన, గోనె ఎల్లప్ప, పిట్టల శ్రీకాంత్, పిట్టల దేవరాజు, మంగ ప్రకాశం, గడ్డం కిరణ్, బాను పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఏడాది జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): దొంగతనం కేసులో సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్‌కు చెందిన కందం వేణుకు ఏడాది జైలు శిక్షతో పాటు 100 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. నిజామాబాద్ జిల్లా లింగాపూర్‌కు చెందిన వేగం శ్రీనివాస్ సిరిసిల్ల పట్టణం శాంతినగర్‌లో గది అద్దెకు తీసుకొని మేస్త్రీగా పని చేస్తున్నాడు. 26 ఫిబ్రవరి 2024న సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద తన ద్విచక్రవాహనం పెట్టి చంద్రంపేటకు పనికి వెళ్లాడు. సాయంత్రం మరిపోయి ఇంటికి వెళ్లాడు. రాత్రి మళ్లీ వచ్చి చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనాన్ని దొంగలించారు. శ్రీనివాస్ ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ద్విచక్రవాహనం దొంగతనం చేసిందుకు ప్రయత్నించి దహనం చేశారు. ఈ కేసులో వేణును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వాపరాలు పరిశీలించి వేణుకు ఏడాది జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు బావిలో పడిన ట్రాక్టర్

ఇల్లంతకుంట, డిసెంబరు 6(ఆంధ్ర జ్యోతి): మండలంలోని తాళ్లపల్లె గ్రామపరిసరాల్లో శుక్రవారం ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బావిలో పడింది. ట్రాక్టర్‌ను రివర్స్ తీస్తుండగా ఒక్కసారిగా బావిలోకి పడిపోయింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి పక్కకు దూకడంతో ప్రమాదం తప్పింది.

వైజ్ఞానిక ప్రదర్శనలతో సృజనాత్మకత పెంపు



సైన్స్ ఫెయిర్ తిలకిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా మరింత పెంపొందించవచ్చని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇన్‌స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కొంతకాలంగా మన ప్రాంత విద్యార్థులు విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ పేరు ప్రఖ్యాతలు తెస్తున్నారని కొనియాడారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లాలో సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో 68 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులు, 400కు పైగా నమూనాలు ప్రదర్శిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 13 మండలాల నుంచి దాదాపు 800మందికిపైగా విద్యార్థులు 250 మంది కిపైగా ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని డీఈవో జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఎంఈవోలు, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకం



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ విధుల నుంచి క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ హోంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందన్నారు. హోంగార్డుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అంతకు ముందు ఎస్పీ సాయుధ హోంగార్డు ప్లాటూన్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రమేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరంకుశ పాలన

ఇల్లంతకుంట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో నిరంకుశపాలన కొనసాగుతోందని మాజీ జడ్పీవైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. మండలంలోని పొత్తూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రభుత్వానికి సాధారణంగా మారిందన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరఫున తమ పోరాటం ఆగదన్నారు. సీనియర్ నాయకులు పట్నం శ్రీనివాస్, ర్యాగటి రమేష్, కదురు శేఖర్, బండారి మహేష్, పట్నం మహేందర్, మధు, కర్ణాకర్, ర్యాగటి మహేందర్, సతీష్, మల్లేశం, రాజయ్య, తిరుపతి పాల్గొన్నారు.

అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

ఎల్లారెడ్డిపేట, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచివేయలేరని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ఆందోళనకు వెళ్లకుండా ఎల్లారెడ్డిపేట పోలీసులు శుక్రవారం ఆగయ్యను, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం తోపాటు పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆగయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కి వేస్తోందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికమన్నారు. ప్రజాపాలనని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను ఎందుకు అరెస్ట్ చేస్తోందన్నారు. హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. సెస్ డైరెక్టర్ కృష్ణహరి, నాయకులు ఉన్నారు.

ప్రజాపాలన ముసుగులో ప్రతిపక్షాలపై దాడి

తంగళ్లపల్లి, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలన ముసుగులో కాంగ్రెస్ శ్రేణులు ప్రతిపక్షాలపై దాడి చేస్తున్నాయని మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు ఆరోపించారు. శుక్రవారం తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం చేసే తప్పులను ప్రతిపక్షంలో ఉండి ప్రశ్నిస్తే సోషల్ మీడియా వేదికగా దాడులు చేస్తున్నారన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ తప్పుడు కేసులు పెడుతున్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కేకే మహేందర్‌రెడ్డి అనుచరులు ప్రతిపక్షంలో ఉన్న దళిత నాయకులపై సోషల్ మీడియాలో ఇష్టారీతిగా బెదిరింపులకు దిగుతున్నారన్నారు. చంపేస్తానంటూ ఓ కాంగ్రెస్ నాయకుడు బెదిరించాడని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మరోసారి వ్యక్తిగత దూషణలకు దిగితే ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కురుమ రాజు, సామనపల్లి బాలయ్య, అమరేందర్, నవీన్‌రెడ్డి, ఎల్లయ్య తిరుపతి, జీవన్, భరత్, తిరుపతి, శ్రీధర్, అభిషేక్, అంజి తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సిరిసిల్ల టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లును ప్రభుత్వం వెంటనే చెల్లించాలని 2024 ప్రభుత్వ పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘం జిల్లా కన్వీనర్ మల్లారపు పురుషోత్తం డిమాండ్ చేశారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2024 వరకు పదవి విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయుల జీపీఎఫ్, కమిటేషన్, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పెండింగ్ బిల్లులు ట్రెజరీ ఆమోదం పొంది ఈ-కుబేర్‌కు చేరి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆర్థిక శాఖ నుంచి డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమకాలేదన్నారు. సంఘం ఆధ్వర్యంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఫైనాన్స్ సెక్రెటరీకి వినతి పత్రాలను ఇచ్చామని తీర్మానం చేశామన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు బలరాం, మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి జోగినపెల్లి మోహన్‌రావు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



మంగళపల్లిలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో కబడ్డీ శిక్షణలో ఉన్న మహిళలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కలిశారు. సీఎం కప్‌లో విజయం సాధించాలని జిల్లా ఖ్యాతిని తీసుకురావాలన్నారు. అనంతరం ఓ ఫంక్షన్ హాల్‌లో కబడ్డీ అసోసియేషన్ జిల్లా సమావేశం జరిగింది. కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్‌గా ఆది శ్రీనివాస్, ప్రెసిడెంట్‌గా కేకే మహేందర్‌రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ చొప్పదండి ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు ముస్కు మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు రాములు, కార్యదర్శి సింగరవు తిరుపతి, కోశాధికారి దేవత ప్రభాకర్, సంయుక్త కార్యదర్శులు మల్లయ్యలను ఎన్నికైనట్లు ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్ ఆది శ్రీనివాస్‌తో పాటు నూతన కార్యవర్గాన్ని సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సహకారంతో జిల్లాలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నికల అధికారులుగా ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అధ్యక్షుడు సంపత్‌రావు, లక్ష్మీనారాయణగౌడ్, బుర్ర మల్లేశంగౌడ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు.

పేదల కోసం పోరాడిన యోధుడు ఛత్రపతి శివాజీ

కోనరావుపేట: పేదల కోసం పోరాడిన యోధుడు ఛత్రపతి శివాజీ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంలో శుక్రవారం క్షత్రియ ఆర్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఉమ్మడి నిధులు రూ.5 లక్షలతో నిర్మించే సంఘ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ సేవలను కొనియాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, నందు గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు





ఆగయ్యను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు, వేములవాడలో నాయకులు

సిరిసిల్ల, డిసెంబరు 6 (ఆంధ్రజ్యోతి):మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టులను నిరసనగా శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. తెల్లవారుజాము నుంచే అరెస్టుల పరంపర కొనసాగించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మండలాలలోని పార్టీల అధ్యక్షులను ముఖ్య నాయకులను అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు.

సిరిసిల్ల టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ప్రజల పక్షాన నిలుస్తున్న బీఆర్ఎస్ పోరాటాలను ఆపలేదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. హైదరాబాద్ వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకులను, కౌన్సిలర్లను ముందస్తు అరెస్టు చేశారు. గృహ నిర్బంధం విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అక్రమ అరెస్టులను వ్యతిరేకించి పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

వీర్నపల్లి:వీర్నపల్లిలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఉన్నారు.

వేములవాడ: వేములవాడ పట్టణంలో పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వేములవాడ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి,కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, నాయకులు రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, కటకం మల్లేశం, మేకల రవి, గడ్డం హనుమాన్లు తదితరులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

చందుర్తి: చందుర్తి పోలీసులు బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య ఖండించారు.